క్లుప్తంగా

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న కళావతి

కొమురవెల్లి(సిద్దిపేట): హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి అన్నారు. బుధవారం అయినాపూర్, కొమురవెల్లిలో జీపుజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హమాలీలకు ఆరోగ్య బీమా కల్పించి, ప్రభుత్వ గోదాముల్లో పని చేస్తున్న వారికి నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈనెల 29న లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మమిడాల కనుకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్, మెతుకు కృష్ణ, వుల్లంపల్లి సాయిలు, సున్నం నర్సయ్య పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనాలి


రైతులతో మాట్లాడుతున్న అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

హుస్నాబాద్: అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్షాలకు తడిసిన ధాన్యం, మొక్కజొన్నను ఆయన పరిశీలించారు. పది రోజుల నుంచి మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంట మార్కెట్‌కు వచ్చినా కొనుగోళ్ల ఆలస్యం చేయడంతో రైతులు నష్టపోయారని అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, సర్పంచ్ సంజీవరెడ్డి, హుస్నాబాద్, అక్కన్నపేట కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి అయిలయ్య, కౌన్సిలర్లు వల్లపు రాజు, సరోజన, నాయకులు ఉన్నారు.

బహిరంగ వేలం

సిద్దిపేటరూరల్: కలెక్టరేట్‌లోని ఏపీ 23ఎస్ 0999 నంబర్ వాహనాన్ని బహిరంగ వేలం వేయనున్నట్లు కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ ఓ ప్రకటనలో తెలిపారు. మే 5న కలెక్టరేట్‌లో మధ్యాహ్నం 12 గంటలకు వేలం ఉంటుదని, ఆసక్తి ఉన్నవారు నిర్ణయించిన ధరకు 20శాతం ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

7న భరోసా సభ

చిన్నకోదూరు(సిద్దిపేట): హైదరాబాద్ సరూర్ నగర్‌లో మే 7న జరగనున్న తెలంగాణ భరోసా సభ ను విజయవంతం చేయాలని బీఎస్పీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ కోరారు. బుధవారం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమావేశానికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, యూపీ మాజీ సీఎం మాయావతి హాజరవుతారని, పార్టీ కార్యాచరణ, ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఆయనతో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగంపల్లి యాదగిరి, నాయకులు రోమాల బాబు, బాబు, సంజయ్ కుమార్, మల్లేశం, హరికిరణ్, మహేష్, రాకేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో వార్షిక సందడి



వర్గల్(గజ్వేల్): మండలంలోని జబ్బాపూర్, గిర్మాపూర్, సింగాయపల్లి, గుంటిపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం వార్షికోత్సవాల సందడి నెలకొంది. ఈ సందర్భంగా చిన్నారుల యాక్టివిటీస్ పరిశీలించి ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్లు సునీత, రాణి గ్రేడింగ్ ఇచ్చి అసెస్మెంట్ కార్డులు అందజేశారు. గర్భిణులకు సీమంతం, చిన్నారుల అన్నప్రాసన జరిపారు.

సమ్మెకు అనుమతి ఇవ్వాలి

హుస్నాబాద్‌రూరల్: తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 28 నుంచి చేపట్టనున్న సమ్మెకు అనుమతి ఇవ్వాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. బుధవారం ఎంపీడీఓ కుమారస్వామి, ఎస్ఐ మహేశ్‌కు వినతి పత్రం అందించారు. నాలుగేళ్ల సర్వీస్ పూర్తయినా.. తమను ప్రభుత్వం రెగ్యులర్ చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె చేయనున్నట్లు తెలిపారు. కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్, పృథ్వీ, శ్రీనివాస్, జ్యోతి, శ్రేయ, రాజేశ్వరి ఉన్నారు.

ఒకటి నుంచి ఉచిత శిక్షణ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పదోతరగతి ఆపై చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్, పాఠశాలస్థాయి విద్యార్థులకు చేతిరాత శిక్షణ ఇవ్వనున్నట్లు కేఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు తెలిపారు. బుధవారం సిద్దిపేటలో కంప్యూటర్, చేతిరాత శిక్షణ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. 200 మంది విద్యార్థులకు నాలుగు బ్యాచులుగా విభజించి వచ్చేనెల ఒకటి నుంచి శిక్షణ ఇస్తామని తెలిపారు. మరో 10 రోజుల్లో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు వేదాస్ సొల్యూషన్ ఫోన్ నంబర్ 8567812343లో సంప్రదించాలన్నారు. కేఆర్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు, వేదాస్ సొల్యూషన్ నిర్వాహకులు వెంకట్, కొండా రాజ్‌కుమార్, గిరి, ఏజాస్ పటేల్, స్వప్నారెడ్డి పాల్గొన్నారు.

అకాల వర్షం... అపార నష్టం

- నేల రాలిన వడ్లు, మామిడి
- వడగండ్లతో ధ్వంసమైన టమాటా, మిర్చి

దుబ్బాక/మిరుదొడ్డి(దుబ్బాక)/నంగునూరు(సిద్దిపేట)/గజ్వేల్/చిన్నకోదూరు(సిద్దిపేట)/మద్దూరు(హుస్నాబాద్): వడగండ్ల వర్షం అన్నదాతను అతలాకుతలం చేసింది. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి దుబ్బాక మండలంలోని దుంపలపల్లి, చీకోడ్, ఆరెపల్లి, అచ్చుమాయిపల్లి, ఆకారం, పోతారం, గంభీర్‌పూర్, శిలాజీనగర్, గోసాన్‌పల్లి, రఘోత్తంపల్లి, రామక్కపేట, ఎనగుర్తి, ధర్మాజీపేట, తదితర గ్రామాల్లో వరి పంటకు తీవ్ర నష్టం కలిగింది. దౌల్తాబాద్ మండలం ఉప్పర్‌పల్లి, గోవిందపూర్, రాయపోల్ మండలం వడ్డేపల్లి, అంకిరెడ్డిపల్లి, రామారం గ్రామాల్లో పంటలు పాడయ్యాయి. దుబ్బాక మండలంలో 7వేల ఎకరాలకు పైగా, రాయపోల్ మండలంలో 833 ఎకరాలు, దౌల్తాబాద్ మండలంలో 100 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి మండలం అందె, అల్వాల, చెప్యాల, లింగుపల్లి, మల్లుపల్లి, కాసులాబాద్, మిరుదొడ్డి, లక్ష్మీనగర్, ఆరెపల్లి, ధర్మారం, కొండాపూర్ గ్రామాల్లో వరి పంటకు తీవ్ర నష్టం చేకూరింది. ఈదురు గాలులకు మామిడి, చింతకాయలు నేల రాలగా, టమాటా, మిర్చి పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

నంగునూరులో..

నంగునూరు మండలం ఖానాపూర్, నాగరాజులపల్లి, మైసంపల్లి, ముండ్రాయి, ఖాత గ్రామాల్లో వరి చేలలో వడ్లు రాలిపోగా, మామిడి కాయలు నేల రాలాయి. సిద్దన్నపేట, పాలమాకుల కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి, మండలాధ్యక్షుడు కుమారస్వామి సిద్దన్నపేట మార్కెట్‌యార్డును సందర్శించి రైతులతో మాట్లాడారు. గ్రామాల్లో పర్యటించిన ఏఎంసీ చైర్మన్ సారయ్య, మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి అందిస్తామని అన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్ వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో 2,490 ఎకరాల్లో వరి, 220 ఎకరాల్లో మొక్కజొన్న, కొండపాక మండలంలో 4,354 ఎకరాల్లో వరి, 11 ఎకరాల్లో మొక్కజొన్నకు నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్, సింగాటం, శేర్‌పల్లి, దిలాల్‌పూర్, కొండపాక మండలం దుద్దెడ, బందారం, మర్పడగ, ఖమ్మంపల్లి, బందారం దర్గ గ్రామాల్లో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌తో కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఆయనతో ఏడీఏ బాబునాయక్, వ్యవసాయాధికారి నాగరాజు తదితరులున్నారు. గజ్వేల్‌లో సబ్ స్టేషన్ నుంచి కొడకండ్ల సబ్‌స్టేషన్‌కు వెళ్లే లైన్ తీగలు తెగిపడటంతో కొడకండ్ల, రిమ్మనగూడ, బూర్గుపల్లి, రాయవరం గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఏడీఈ జగదీశ్, ప్రజ్ఞాపూర్ ఏఈ సత్యం మరమ్మతు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

చిన్నకోదూర్‌లో..

చిన్నకోడూర్‌లో మండలంలో గంగాపూర్, అల్లీపూర్, మైలారం, చెలుకలపల్లి, మేడిపల్లి తదితర గ్రామాల్లో 400 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లుగా వ్యవసాయ అధికారి జయంత్ కుమార్, ఏఈఓలు తెలిపారు.

మద్దూరు, దూళ్మిట్ట మండలాల పరిధిలో..

మద్దూరు, దూళ్మిట్ట మండలాల పరిధిలో 82.5 మీల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉమ్మడి మద్దూరు మండలం పరిధిలోని వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, మామిడి నేలరాలింది. 14,387 ఎకరాల్లో పంటకు నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ అధికారులు ప్రాథమికగా అంచనా వేశారు. నర్సాయిపల్లి గ్రామంలో మల్లారెడ్డి ఇంట్లో భారీ వడగండ్లు పడ్డాయి. గ్రామ పరిధిలోని పిట్లగూడెంలో శాంతికుమార్‌కు చెందిన గుడిసె పూర్తిగా ధ్వంసం కాగా, అదే గ్రామానికి చెందిన పెంటమ్మ ఇంటి రేకులు ఈదురుగాలులకు లేచిపోయాయి. రేబర్తి గ్రామంలో చెట్టు కూలడంతో మల్లారెడ్డికి చెందిన గేదెపై మృతి చెందింది. నర్సాయిపల్లి మద్దూరు గ్రామాల రోడ్డుపై పడిన భారీ వృక్షాలు పడగా, ఏఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో తొలగించారు.

చేర్యాలలో..

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మండలంలోని ఆయా గ్రామాల్లో 26 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు ఆర్ఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. తహసీల్దార్ ఎస్.కె. ఆరీఫా, ఏఓ ఎండీ.ఆఫ్రోజ్, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ తదితరులు పలు చోట్ల పర్యటించి నష్టాన్ని అంచనా వేశారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో జనరేటర్ సాయం చార్జింగ్ పెట్టుకున్నారు. పట్టణ శివారులో వెలుగల బాల్‌నర్సయ్య వ్యవసాయ బావి వద్ద పశువుల కొట్టంపై చెట్టు కూలి దుడ్డె, ఎద్దు మృత్యువాత పడ్డాయి.

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేటఅర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన పర్కపల్లి లక్ష్మికి చెందిన వరి చేలు పూర్తిగా నేలవాలింది. బక్రిచెప్యాలలో ఈదురు గాలులకు మామిడి తోటలో చెట్లు విరిగి నేలకొరిగాయి. బూరుగుపల్లి, ఎన్సాన్‌పల్లి, పొన్నాల గ్రామంలో వడగళ్లతో పంటలు పాడయ్యాయి.

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలం నెంటూరులో రైతు స్వరూపకు చెందిన మూడున్నర ఎకరాలలో బొప్పాయితోటకు నష్టం వాటిల్లింది. తోటను ఉద్యాన అధికారిణి సౌమ్య పరిశీలించారు.

హుస్నాబాద్‌రూరల్: అకాల వర్షాలకు మండలంలో మహ్మదాపూర్, నాగారం, ఉమ్మాపూర్, హుస్నాబాద్ గ్రామాల్లో 130 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి నాగరాజు ఈ సందర్భంగా తెలిపారు.


దుబ్బాక: వడగండ్లు పడడంతో నేలవాలిన వరి పంట


మిరుదొడ్డి(దుబ్బాక): గాలివానకు నేల రాలిన మామిడికాయలు


మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలో నేలవాలిన మొక్కజొన్న


మిరుదొడ్డి(దుబ్బాక): అందె శివారులో ధ్వంసమైన టమాటాను చూపుతున్న రైతు


దుబ్బాక: దుబ్బాక మార్కెట్‌లో తడిసిన ధాన్యం


మద్దూరు(హుస్నాబాద్): రేబర్తిలో చెట్టు మీదపడడంతో మృతిచెందిన గేదె


చేర్యాల(సిద్దిపేట): అర్జునపట్ల శివారులో వంగిన విద్యుత్ స్తంభాలు


సిద్దిపేటఅర్బన్: బక్రిచెప్యాలలో ఈదురు గాలులకు నేలకొరిగిన మామిడి చెట్టు


వర్గల్(గజ్వేల్): నెంటూరులో దెబ్బతిన్న బొప్పాయితోట


అక్కన్నపేట(హుస్నాబాద్): రామావరం కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి కుప్పలు


హుస్నాబాద్‌రూరల్: మీర్జాపూర్‌లో నేలవాలిన వరి పంట


మిరుదొడ్డి(దుబ్బాక): దెబ్బతిన్న మిర్చి పంట


గజ్వేల్: దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి


మద్దూరు(హుస్నాబాద్): పిట్ల గూడెంలో ధ్వంసమైన శాంతి కుమార్ గుడిసె


మద్దూరు(హుస్నాబాద్): పిట్ల గూడెంలో ఎగిరిపోయిన ఇంటి రేకులను చూపుతున్న పెంటమ్మ


చేర్యాల(సిద్దిపేట): చిట్యాలలో మొబైల్ చార్జింగ్ పెట్టిన గ్రామస్తులు

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు


మిరుదొడ్డిలో పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

తొగుట(దుబ్బాక)/మిరుదొడ్డి(దుబ్బాక): రైతు ప్రభుత్వం అంటూ ప్రచారం చేసుకోవటం కాదు.. వడగళ్లతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గోవర్ధనగిరి, వరదరాజుపల్లి, గుడికందుల, మిరుదొడ్డి మండలం కొండాపూర్, మిరుదొడ్డిలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయనతో తహసీల్దార్ జహీర్, ఏఓ మోహన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు బాలేష్‌గౌడ్, ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షుడు విభీషణ్‌రెడ్డి, స్వామిరెడ్డి, రాజు, గోపాల్‌రెడ్డి, కర్నాకర్, మిరుదొడ్డి తహసీల్దార్ ఉదయశ్రీ, ఏఓ మల్లేశం, కొండాపూర్ ఉప సర్పంచ్ జిగిరి అమర్, మండల అధ్యక్షుడు దేవరాజు పాల్గొన్నారు.

హుస్నాబాద్: పట్టణంలోని ఆరపల్లెలో వర్షాలకు దెబ్బతిన్న వరి పంటను బీజేపీ నియోజకవర్గ నాయకుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరిశీలించారు. ఆయనతో జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, కౌన్సిలర్ వేణుయాదవ్, నాయకులు ఉన్నారు.

చిన్నకోదూరు(సిద్దిపేట): నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని బీజేపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నాగరాజు, మండల అధ్యక్షుడు పర్శరాములు కోరారు. రాజిరెడ్డి, శివరాం గౌడ్, విష్ణుమూర్తి, రవీందర్, నాగరాజ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

దుబ్బాక: మండలంలోని కోనాయిపల్లిలో వర్షంతో దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయాధికారి గోవిందరాజ్ బుధవారం పరిశీలించారు. పంట నష్టాన్ని నమోదు చేసుకొని, ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ రాజు, సర్పంచ్ మల్లేశం గౌడ్, నాయకులు సురేందర్ రెడ్డి, చిత్తరి గౌడ్, తదితరులున్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): మండలం పరిధిలోని గ్రామాల్లో నష్టపోయిన పంటలను రెవెన్యూ, వ్యవసాయ అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దెబ్బ తిన్న పంటల వివరాలను నమోదు చేసి, జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయశ్రీ, మండల వ్యవసాయ అధికారి మల్లేశం, ఏఈఓలు నిర్మల, సాయి, అఖిల్, రేణుక, లోహిత్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలు సహనం కోల్పోవద్దు

- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి
- నష్టపోయిన పంటల పరిశీలన


పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులు సహనం కోల్పోవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండలంలోని లద్నూరు, వల్లంపట్ల, దూళ్మిట్ట మండలం బైరాన్‌పల్లి, తోర్నాల, లింగాపూర్ గ్రామాల్లో వర్షాలకు పాడైన పంటలను బుధవారం ఆయన పరిశీలించారు. చేతికొచ్చే సమయానికి పంట నేలపాలు కావడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా పరిగణించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా పంట నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. ఆయనతో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, మద్దూరు, దూళ్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, దూళ్మిట్ట మండల ఉపాధ్యక్షుడు ఇమ్మడి సంజీవ్‌రెడ్డి, సర్పంచ్‌లు దుబ్బుడు దీపిక, జీడికంటి సుదర్శన్, ముక్క కనుకయ్య, తాళ్లపల్లి రాజమ్మ, ఎంపీటీసీలు గుజ్జుక సమ్మయ్య, సత్యకళాఆనందం, నందనబోయిన నర్సింహులు, బీఆర్ఎస్ మండల నాయకులు పుట్ట వెంకటరమణరెడ్డి, బర్మ రాజమల్లయ్య, నాచగొని వెంకట్‌గౌడ్, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఎకరాకు రూ.25వేలు చెల్లించాలి

తొగుట(దుబ్బాక)/మిరుదొడ్డి(దుబ్బాక): వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల సాయం అందించాలని దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని గుడికందుల, గోవర్ధనగిరి, వరదరాజుపల్లి గ్రామాల్లో పర్యటించిన పంటలను పరిశీలించారు. ఆయనతో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు స్వామి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు శ్రీనాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు విజయ్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు.

దుబ్బాక: దౌల్తాబాద్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించారు. నష్టపోయిన రైతుకు పరిహారం చెల్లించాలని కోరారు.

◆ తహసీల్దార్‌కు వినతి

కోహెడ(హుస్నాబాద్): అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని మండల యువజన కాంగ్రెస్ నాయకుడు దూలం శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సురేందర్‌కు వినతి పత్రం అందించారు. ఆయనతో శ్రీకాంత్, శ్రీనివాస్, రాజు, రంజిత్, రజనీకాంత్, అభి తదితరులు పాల్గొన్నారు.

◆ బీజేపీ ఆధ్వర్యంలో..

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు ప్రభుత్వం చెల్లించాలని బీజేపీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలో నష్టపోయిన పంటలను పరిశీలించి, రైతులను పరామర్శించారు. ఆయనతో నాయకులు గుండ్ల జనార్దన్, మార్కండేయులు, వెంకటేశం, నరేష్, యాదన్ రావు, శ్రీనివాస్, సాయి కిరణ్, శ్రీనివాస్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని లక్ష్మీపూర్‌లో ధ్వంసమైన మామిడి తోట, మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ మండల అధ్యక్షుడు దోనె అశోక్ పరిశీలించారు. అధికారులు సర్వే చేసి ఎకరాకు రూ.50వేలు అందించాలని డిమాండ్ చేశారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

◆ రైతులకు సాయం అందించాలి

చేర్యాల(సిద్దిపేట): వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ ఎస్.కె.ఆరీఫాకు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40వేల చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. రైతుల వివరాలను ఆయా గ్రామపంచాయతీల్లో అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, కరీం, అరుణ్‌కుమార్, భాస్కర్, శ్రీకాంత్, చంద్రం, ప్రవీణ్, నర్సిరెడ్డి, బాపురెడ్డి, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్‌కు శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు ఐలేని శ్రీనివాస్‌రెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కరీంనగర్, సిద్దిపేట జిల్లాల అధ్యక్షులు కవ్వంపెల్లి సత్యానారాయణ, తూంకుంట నరసారెడ్డికి రాజీనామా కాపీలను పంపించారు ఎలాంటి రాజకీయ ఒత్తిడులు లేవని, స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు అందులో పేర్కొన్నారు.

◆ ఆర్థిక సాయం

చేర్యాల(సిద్దిపేట): వర్షం కారణంగా ఇంటి పైకప్పు రేకులు లేచిపోయిన పోతిరెడ్డిపల్లికి చెందిన ల్యాగల కృష్ణ కుటుంబానికి టీడీపీ రాష్ట్ర నాయకుడు ఒగ్గు రాజు బుధవారం రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయనతో నాయకులు కురారం బాల్‌నర్సయ్య, ఇక్బాల్, రాజయ్య, రమేష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

◆ 'కంటి వెలుగు' శిబిరాలు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని వీరాపూరలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ లింగాల నిర్మల ప్రారంభించారు. జెడ్పీటీసీ కవిత, ఎంపీడీఓ రాము, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, వైద్యాధికారి వైష్ణవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ అనిత, ఉపసర్పంచ్ భాస్కరాచారి, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ పరామర్శ

సిద్దిపేటరూరల్: రావురూకుల గ్రామంలో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలను మానుకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. ఆయనతో సర్పంచ్ కవిత, వార్డు సభ్యులు రాజు, బాలకిషన్, నాయకులు తిరుపతిరెడ్డి, నాగరాజు, సత్యానందం, రవి, తదితరులు ఉన్నారు.

◆ సన్మానం

బెజ్జంకి(సిద్దిపేట): కరీంనగర్ జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన తోటపల్లికి చెందిన బుదారం సర్పంచ్ బోయినిపెల్లి నర్సింగరావును గ్రామస్తులు బుధవారం శాలువాతో సత్కరించారు. వార్డు సభ్యులు రాములు, నాయకులు సతీష్, నాగరాజు, శ్రీనివాస్, అనీల్, శేఖర్ పాల్గొన్నారు.

◆ నిరసనకు తరలి రావాలి

చేర్యాల(సిద్దిపేట): వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం చేర్యాల అంగడి బజార్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపడతామని జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. అధికారులు గ్రామాల్లో పూర్తిస్థాయిలో సర్వే చేసి పరిహారం అందేలా చూడాలన్నారు. రానున్న ఖరీఫ్‌లో ముందస్తుగా వరి, పత్తి విత్తనాలతో పాటు ఎరువులను 50 శాతం సబ్సిడీతో రైతులకు అందజేసి ఆదుకోవాలన్నారు. రైతు బంధును జూన్ మొదటి వారంలోనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రజుమంలో అఖిలపక్షం నాయకులు ఆగం రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, నర్సింగరావు, కళావతి, సత్యనారాయణ, బిక్షపతి, లింగం, వెంకట్‌మావో, వెంకటస్వామి, రాజిరెడ్డి,సుదర్శన్, శ్రీనివాస్, మల్లేశం, నారాయణ, లింగం, బిక్షపతి, వెంకట్‌మావో తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలి



చేర్యాల(సిద్దిపేట): వడగండ్ల వర్షాలకు నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కోరారు. వడగండ్ల వాన కారణంగా మండల పరిధిలోని ఆకునూరు, కేసీఆర్‌నగర్, రాంపూర్ గ్రామాల్లో దెబ్బతిన్న వరి, మామిడి పంటలతో పాటు ద్వంసమైన ఇండ్లు, గుడిసెలను పరిశీలించారు. సిద్ధులు, రాములు, ఉప్పలమ్మ, రాజు, నర్సయ్య, సంజయ్, బాబు, గోపాల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సింహులు, రజిత, రామస్వామి, రాజయ్య, ఐలయ్య, ముత్తిలింగం, ఆంజనేయులు, శాలవ్వ, శ్రావణి ఉన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి వ్యవసాయ మార్కెట్‌ను సీపీఐ మండల కార్యదర్శి బొనగిరి రూపేష్ పరిశీలించారు. పర్శరాములు, దర్మారెడ్డి, వేణు, మహేష్, చరణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



కోహెడ(హుస్నాబాద్)/కోహెడరూరల్(హుస్నాబాద్): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాదుగుల చెరువు వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కోహెడ ప్యాక్స్ చైర్మన్ దేవేందర్‌రావు, లక్ష్మణ్, మహేందర్, మధుసుదన్‌రావు, శంకర్, ఐకేపీ ఏపీఎం తిరుపతి, రమేశ్, వీఓ అధ్యక్షురాలు మంజుల, స్రవంతి, భాగ్యలక్ష్మి, హేమలత, సునిత, లావణ్య, పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను జెడ్పీటీసీ భూక్య మంగ ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో మద్ధతు ధరకు ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ్ కుమార్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.